కాంగ్రెస్ వస్తే కష్టాలు తప్పవు

కేసీఆర్ వచ్చాకే భూముల విలువలు పెరిగాయి. గతంలో భూములుకు పెద్దగా ధరలు ఉండేవి కావు. రైతులకు భూములున్నా అప్పులు చేయాలంటే భయపడేవారు. గత పది సంవత్సరాల కాలంలో అనేక ప్రాంతాలకు పరిశ్రమలు వచ్చాయి. దీంతో భూముల ధరలు పెరిగాక రైతులకు అప్పుమీద భయం పోయింది. ఉద్యోగాలు చేసుకుంటూ గ్రామాల్లో ఉన్న కొద్ది పాటి తమ భూములను కౌలుకిచ్చి వ్యవసాయం చేయిస్తున్నాం. కాంగ్రెసోళ్లు అధికారంలోకొస్తే ఆ భూములపై కౌలు రైతుకు హక్కు కల్పిస్తామనడం సరికాదు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక పంట సాగు విస్తీర్ణం పెరిగింది. రైతులకు రైతు బంధు అందజేయడంతో అప్పులు చేయడం తగ్గాయి. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులకు విద్యుత్ అందక మళ్లీ వ్యవసాయ సాగులో కష్టాలు తప్పవు. వ్యవసాయం భారంగా మారుతుంది. నిరుద్యోగం పెరుగుతుంది. పథకాలను ఆపేస్తారు. అందుకే బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు.

- ఎ.వెంకట్‌రెడ్డి, రిటైర్డ్ ఎంఈవో, కడ్మూర్, పూడూరు

రైతులు మళ్లీ వలసలు వెళ్లే రోజులు దాపురిస్తాయి

నాకు 3 ఎకరాల భూమి ఉంది. గత కాంగ్రెస్ పాలనలో 20 ఏండ్ల పాటు వ్యవసాయానికి సరైన కరెంటు, పెట్టుబడి లేక ముంబయి, పుణే, హైదరాబాద్ నగరాలకు వలస కూలీగా వెళ్లి కాలం వెళ్లదీశాను. తెలంగాణ ఏర్పడిన తరువాత 24 గంటల కరెంటుతో పాటు పంట పెట్టుబడిని సీఎం కేసీఆర్ అందజేయడంతో వ్యవసాయం చేసుకొని పిల్లాపాపలతో సొంత గ్రామంలోనే బతుకవచ్చని గ్రహించి సొంత ఊరికి తిరిగి వచ్చాను. 9 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ మంచి పంటలను పండిస్తూ నా కుటుంబంతోనే ఉంటున్నాను. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులు మళ్లీ వలసలు వెళ్లే రోజులు దాపురిస్తాయి. రైతులను వలసవాదులుగా చేసిన వారికి మన ఓటుతో బుద్ధి చెప్పి రైతులకు మంచి చేసిన సీఎం కేసీఆర్‌నే మళ్లీ గెలిపిద్దాం.

- చేగూరి రాములు, రైతు, గంజపల్లి, దోమ

పంచాయితీలు తప్పవు

సీఎం కేసీఆర్ సుమారు 10 ఏండ్లు కష్టపడి రైతులకు మంచి వ్యవసాయ పథకాలను అమలు చేసి గ్రామీణ వ్యవసాయ వ్యవస్థను పూర్తిగా పటిష్టం చేశారు. రైతులకు ప్రస్తుతం సాగుకు 24 గంటల నాణ్యమైన కరెంట్‌ను ఉచితంగా అందిస్తున్నారు. ధరణితో రైతు బంధుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేశారు. అలాంటప్పుడు ఉన్నట్టుండి ధరణిని ప్రతిపక్షాలు ఎత్తేస్తే భూమికి రక్షణ లేక, రైతు బంధు రాక, మూడు గంటల కరెంట్‌తో పంటలు సరిగ్గా పండక, కౌలుదారు కాలంతో రైతు బంధు విషయంలో భూమి యజమానికి, కౌలుదారుడికి పంచాయితీలు తప్పవు. ఇవ్వన్నీ జరిగితే వ్యవసాయం పూర్తిగా కుప్పకూలిపోతుంది. రైతులు ఆగం అయిపోతారు. కనుక ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మరాదు. నమ్మి మోసపోయి ఆగం కావద్దు.

- రమేశ్, రైతు, బండపల్లి, పెద్దేముల్

తెలంగాణ వచ్చాకే భూముల ధరలు పెరిగాయి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే భూముల ధరలు పెరిగాయి. రైతులకు గౌరవం వచ్చింది. గతంలో అప్పుల పాలై రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. కొత్త చట్టంలో కౌలుదారు కాలమ్ తెస్తామని ప్రకటించడంతో పట్టాదారుల్లో భయం మొదలైంది. ప్రస్తుతం పెరిగిన భూముల ధరలతో రైతులు అప్పులు లేకుండా ఉన్నారు. ధరణి పోర్టల్‌తో రైతు బంధు సక్రమంగా రైతుల ఖాతాల్లో పడుతున్నాయి.

- సుబ్బారెడ్డి, రైతు, ఖుదావంద్‌పూర్, పరిగి

తప్పుడు నిర్ణయాలతో గ్రామీణ వ్యవసాయ వ్యవస్థ నాశనమవుతుంది

గ్రామీణ ప్రాంత ప్రజలు చేసే వ్యవసాయంలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని మూడు గంటల కరెంట్, కౌలుదారు కాలం, 10 హెచ్‌పీ మోటార్ల అధిక భారం వంటి ఇబ్బందులు రైతులకు ఏర్పడితే గ్రామాల్లో 70% వ్యవసాయంపై ఆధారపడ్డ కుటుంబాలు ఆదాయాన్ని కోల్పోయి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటుంది. మూడు గంటల గంటల కరెంట్ సాగుకు అస్సలు సరిపోదు. కరెంట్ ప్రభావంతో సాగు విస్తీర్ణం పూర్తిగా దెబ్బతింటుంది. కరెంట్ తీసేసి భూమికి భద్రత లేకుండా చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిని, రైతు బంధుకు గండి పెడితే భూముల ధరలు కూడా పతనమవుతాయి. ఆహార భద్రతకు ముప్పు వాటిల్లుతుంది. కరెంట్ సరిగ్గా లేకపోతే పంటలు పండక రైతులు నష్టాలపాలై మళ్లీ రైతు ఆత్మహత్యలు, వలసలు, రైతుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. రైతుల పట్ల ఎవరైనా సరే మంచి నిర్ణయాలు, మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి కానీ తప్పుడు నిర్ణయాలు తీసుకొని గ్రామీణ వ్యవసాయ వ్యవస్థను నాశనం చేయరాదు.

- నారాయణ, ఉత్తమ రైతు అవార్డు గ్రహీత, రుద్రారం, పెద్దేముల్

కాంగ్రెస్‌వి చిల్లర రాజకీయాలు

సీఎం కేసీఆర్ సర్కారుకు ముందు కరెంటు ఎట్లుండే. ఇప్పుడే కాదు. సన్న, చిన్నకారు రైతులను మభ్యపెట్టి ఎన్నికల పబ్బం గడుపుకోవడానికి 3 గంటల కరెంటు అంటూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నది. ఇది సాగదు. సాగు విస్తీర్ణం మీద దెబ్బపడుతుంది. కాంగ్రెస్ మాటలకు ఓటు ద్వారా బుద్ధి చెబుతాం. 10 హెచ్‌పీ మోటరు బిగించుకోవాలని కాంగ్రెస్‌వాళ్లు చెబుతున్నారు. 10 హెచ్‌పీ మోటరుతో రైతులపై అదనపు భారం పడుతుంది. కరెంటు కష్టాలు వస్తాయి. భూముల ధరలు తగ్గిపోతాయి. రైతులు కష్టాల కడలిలో కూరుకుపోతారు. అలా రైతులను ఇబ్బందులకు గురి చేసి వారి ప్రాణాలు తీసేవరకు పీల్చి పిప్పి చేయడానికి కాంగ్రెస్ వేసిన చక్కా ట్రణాళిక ఇది. వ్యవసాయం భారంగా మారుతుంది. నిరుద్యోగం పెరుగుతుంది. రైతులకు పెట్టుబడి సహాయం ఆగిపోతుంది. పథకాలను ఆపేస్తారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తు కోసం దాదాపు 10 వేల కోట్లు విద్యుత్తు సంస్థలకు సబ్సిడీలు ఇస్తున్నారు.

- రావుల మల్లప్ప, జక్కేపల్లి, యాలాల

రైతుకు విలువ లేకుండా పోతది

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు విలువ లేకుండా పోతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఎకరం భూమి ఉన్న రైతు కూడా ధైర్యంగా ఉన్నాడు. అందుకు భూముల ధరలు పెరగడమే కారణమని చెప్పవచ్చు. చాలా వరకు వ్యవసాయం చేసే రైతులు అప్పుల నుంచి బయటికి వచ్చారు. వ్యవసాయంపై భరోసా కల్పించిన వ్యక్తి కేసీఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయాన్ని పట్టించుకోదు. రైతులు ఆలోచించి ఓటు వేయాలి.

- రమేశ్, జీవన్గి, బషీరాబాద్

10 హెచ్‌పీతో సామాన్య రైతులకు భారం

మూడు గంటల కరెంటుతో 10 హెచ్‌పీ మోటరుతో వ్యవసాయం చేసుకోవచ్చని రేవంత్‌రెడ్డి అన్న మాటలతో యావత్తు తెలంగాణ రైతాంగం అయోమయంలో పడింది. బోరు బావుల్లో 10 హెచ్‌పీ మోటరు దింపితే నీళ్లను ఊడ్చిపెసినట్లు బయటకు లాగేస్తుంది. అందరూ ఒకే సమయంలో మోటరు పెడితే లోడ్ ఎక్కువై మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుంటాయి. మళ్లీమళ్లీ వాటిని సరిచేసుకోవాలంటే సామాన్య రైతులకు మోయలేని భారం పడుతుంది. వ్యవసాయం తెలియని కాంగ్రెస్ నాయకులు మోసం చేసే మాటలు మాట్లాడుతున్నారు. వారి మాటలకు రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయంపై పూటకోమాట మాట్లాడుతూ రైతులను అయోమయానికి గురి చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్తు కోసం దాదాపు 10 వేల కోట్లు విద్యుత్తు సంస్థలకు సబ్సిడీలు ఇస్తున్నారు. పదేండ్ల కాలంగా సీఎం కేసీఆర్ కష్టపడి నిర్మించిన గ్రామీణ వ్యవసాయ వ్యవస్థ నాశనమవుతుంది. రైతులకిచ్చే కరెంటునే కుదించి కాంగ్రెస్ కోట్ల రూపాయలు పోసి లిఫ్టులను పూర్తి స్థాయిలో నడిపిస్తుందా.. ఇవన్నీ కాంగ్రెస్ నుంచి అయ్యే పనులైతే కావు. కాంగ్రెస్ నాయకుల తీరు చూస్తుంటే వ్యవసాయం కుప్పకూలి రైతులకు పనులు లేక మళ్లీ వలసలు మొదలవుతాయి. వ్యవసాయ రంగం ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలతో అభివృద్ధిలోకి వస్తున్నది.

- గిరెమోని లంబియ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు, సల్కర్‌పేట్, పెద్దేముల్

ధరణి తీసేస్తే.. భూముల ధరలు కుదేలు

కౌలుదారు కాలమ్‌తో గ్రామాల్లో తలెత్తనున్న వివాదాలు
బీడు భూములుగా మారనున్న సాగు పొలాలు

- ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తే.. మళ్లీ పాత రోజులు
- ధరణి అందుబాటులోకి రావడంతో అవినీతి, అక్రమాలకు చెక్
- కాంగ్రెసోస్తే కౌలుదారు చట్టం
- 3 గంటల కరెంట్‌తో మళ్లీ వలసలు, రైతుల ఆత్మహత్యలు
- 24 గంటల కరెంట్‌పై హస్తం నేతల అక్కసు
- కాంగ్రెస్ అర్థంపర్థంలేని వ్యాఖ్యలపై రైతన్న ఫైర్
- ఓటుతో రేవంత్‌కు బుద్ధి చెబుతామని అల్టిమేటం

కాంగ్రెసోస్తే రైతులకు పాదరక్షక సేవలందుతున్న ధరణి పోర్టల్‌ను రద్దు చేసి కుట్ర జరుగుతున్నది. ధరణిని రద్దు చేస్తే మళ్లీ పాత రోజులు రానున్నాయి. ధరణి ద్వారానే రైతులకు మేలు జరుగుతుంది. పాదరక్షక సేవలందుతున్న ధరణిపై కాంగ్రెస్ నాయకులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామన్న రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై జల్లా రైతాంగం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాఫీగా సేవలందుతున్న ధరణి పోర్టల్‌ను రద్దు చేసినట్లయితే మళ్లీ గందరగోళ పరిస్థితులు ఏర్పడి, రిజిస్ట్రేషన్ మొదలుకొని మ్యుటేషన్, నక్షేషన్ తదితర ప్రక్రియల కోసం రైతులు నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి మళ్లీ ఏర్పడుతుంది. ముఖ్యంగా అవినీతి, అక్రమాలు మళ్లీ మొదలవుతాయి. ధరణి అందుబాటులోకి రావడంతో తహసీల్దాపాటు ఇతర సర్టిఫైడ్ సర్టిఫికెట్లన్నీ నేరుగా పొందుతున్నారు. పాసు పుస్తకాల్లో తప్పగా ముద్రించిన సంబంధిత పట్టాదారు పేర్లను, విస్తీర్ణంలోని తప్పులను కూడా ధరణి ద్వారా సవరించడం జరుగుతున్నది. గతంలో ఒక్కో వ్యక్తికి రెండు, మూడు భాగాలతోపాటు పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేసేవారు. ధరణి అందుబాటులోకి రావడం వల్లనే ఇవన్నీ సాధ్యమైంది. ధరణి అందుబాటులోకి రాకముందు ముటేషన్‌లో పాటు తదికారాలకు సంబంధించి మీ సేవలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉండేది. సంబంధిత భూపత్రాలను కూడా జతపర్చి మీ సేవలో అందజేసేవారు. మీ సేవ నిర్వాహకులు జతపర్చిన పత్రాలన్నింటినీ ఇవ్వకపోవడం, వీఆర్వోలు డబ్బులు ఆశించడం తదితర కారణాలతో తహసీల్దార్ వద్దనే పెండ్ల తరబడి సమస్యలు పెండింగ్‌లో ఉండేవి. ధరణి అందుబాటులోకి వచ్చిన తర్వాత తహసీల్దార్ వద్దనే ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుండడంతో నేరుగా ఆనలైన్‌లో ఏ అధికారి వద్ద పెండింగ్‌లో ఉందో తెలుస్తుంది. దీంతో ముటేషన్, నక్షేషన్, ల్యాండ్ వాల్యూ సర్టిఫికెట్ తదితరాలకు ఎదురుచూడాల్సిన అవసరం లేకుండా నిర్దిష్ట గడువులోగా జారీ చేస్తున్నారు.

కాంగ్రెసోస్తే తీసుకువస్తామంటున్న కౌలుదారు కాలమ్‌తో వివాదాలు తలెత్తను న్నాయి. కౌలుదారు చట్టంతో అసలు భూ యజమానులు కౌలుకిచ్చే భూములపై యాజమాన్య హక్కులు కోల్పోయే ప్రమాదం ఉంది. యాజమాన్యహక్కులతోపాటు రైతు బంధును కూడా భూ యజమానులు కోల్పోవాల్సిన పరిస్థితిని తీసుకురానుంది. రైతు బంధు భూ యజమానికి ఇస్తే కౌలు రైతుకు రాదు, కౌలు రైతుకు ఇస్తే భూయజమానికి రాదని రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో జల్లా రైతాంగం భగ్గుమంటున్నది. ఇదే జరిగితే గ్రామాల్లో వివాదాలు తలెత్తి భవిష్యత్తులో భూ యజమానులు తమ భూమి జోలికూడా ఉన్నా పరిణామ కౌలుకు ఇచ్చే పరిస్థితి ఉండదనే అభ్రపాయం రైతుల నుంచి వ్యక్తమవుతున్నది. ఇప్పటివరకు సాఫీగా సాగిన భూ యజమానులు-కౌలు రైతుల మధ్య కాంగ్రెస్ పార్టీ తీవ్ర అలజడిని సృష్టిస్తున్నది. కౌలు రైతుల జీవనం భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారనుంది. ఒకవేళ కౌలుదారు చట్టం అమల్లోకి తీసుకువస్తే ప్రస్తుతం సాగులో ఉన్న భూములు కూడా జీడు భూములుగా మారే పరిస్థితి ఉంది.

కాంగ్రెసోస్తే 3 గంటల కరెంటే...

కాంగ్రెస్ హయాంలో కరెంటే ఎప్పుడొస్తదా అని రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. మళ్లీ కాంగ్రెస్‌కు అవకాశమిస్తే కరెంట్ కష్టాలు తప్పవనే అభ్రపాయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయానికి కాంగ్రెసోస్తే ఇస్తామంటున్న 3 గంటల కరెంట్‌తో ఓ మూలకు కూడా పారదని.. మళ్లీ విద్యుత్తు షాక్‌లతో ఆత్మహత్యలు, అర్ధరాత్రి పాలాల పడిగాపులే తప్పవని రైతులు అంటున్నారు. కరెంట్ కష్టాలతో బోర్లు, బావుల్లో నీరున్న, సాగు చేసుకోలేని దయనీయ పరిస్థితి నెలకొననుంది. మూడు గంటల కరెంట్‌తో అర్ధరాత్రి మోటార్లు ఆన్ చేయబోయి విద్యుత్తు షాక్‌తో రైతుల మరణాలు పెరగడంతోపాటు అప్పులు పెరిగి ఆత్మహత్యలతోపాటు వలసపోయే పరిస్థితులు పుదుకొనున్నాయి. అంతేకాకుండా ప్రస్తుతం రైతులు బోర్లు, బావులకు వినియోగిస్తున్న 5 హెచ్‌పీ మోటర్లకు బదులు 10 హెచ్‌పీ మోటార్లను వినియోగించినట్టయితే రైతులకు, ప్రభుత్వానికి భరించలేని భారం కానుంది. ఒకవేళ కాంగ్రెస్‌కు అధికారమిస్తే కర్ణాటకలో మాదిరి ఇక్కడ కూడా 3 గంటల కరెంటే దిక్కుకానుంది. దీంతో గతంలో కాంగ్రెస్ హయాంలోని గడ్డు పరిస్థితులు రానున్నాయి. గత పదేండ్ల కాలంలో జల్లాలో 4 లక్షల ఎకరాల్లో సాగు పెరిగే దిశలో ఆర్థికంగా వృద్ధి చెందగా, కాంగ్రెస్ వస్తే సాగు పూర్తిగా ఆగమయ్యే పరిస్థితి ఉంది.

- వికారాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)

సాగు ప్రశ్నార్థకం అవుతుంది

బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న 24 గంటల కరెంటుతో ఇప్పుడు వ్యవసాయం పండుగలా సాగుతుంది. రైతులు సంతోషంగా పంటలు పండించుకుంటున్నారు. కాంగ్రెస్ వస్తే వాళ్లిచ్చే 3 గంటల కరెంటుతో పంటల సాగు ప్రశ్నార్థకమవుతుంది. వ్యవసాయం అతలాకుతలమవుతుంది. రైతులు వ్యవసాయం చేయలేక మళ్లీ పొట్టకూటి కోసం వలసలు వెళ్తారు. బీఆర్ఎస్ పాలనలో నీటిపారుదల అవకాశాలు పెరగడంతో పంటలు బాగా పండుతున్నాయి. దీంతో గ్రామాల్లో సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధి చెంది భూముల ధరలు పెరిగి రైతులు బాగా లబ్ధి పొందారు. కాంగ్రెస్ పాలన వస్తే భూముల ధరలు తగ్గుతాయి. రైతులు నష్టపోతారు. కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితో రైతుల భూములకు పూర్తి స్థాయిలో రక్షణ కలిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని చెప్పడం తెలివి తక్కువ ఆలోచన. ధరణిని రద్దు చేస్తే భద్రత కరువై దళారుల రాజ్యం మళ్లీ వస్తుంది. కాబట్టి బీఆర్ఎస్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష.

-మహేందర్‌రెడ్డి, ఏర్పుమళ్ల, బొంరాస్‌పేట

3 గంటల కరెంట్‌తో అధోగతే..

కరెంటు కష్టాలతో వ్యవసాయం వదిలి వెళ్లినవాళ్లు ఉన్నారు. కేసీఆర్ సర్కారు వచ్చిన తర్వాత కరెంటు కష్టాలు పూర్తిగా తొలిగాయి. కాంగ్రెస్ సర్కారులో రాత్రిళ్లు కరెంటు ఇచ్చిన రోజుల్లో అక్కడే జాగారం చేసేవాళ్లం. బోరు బావుల్లో ఉన్న కొద్దిపాటి నీటిని పంట పొలాలకు పారబెట్టుకునేందుకు చూస్తున్న రైతులకు మూడు గంటల కరెంట్ ఏ మాత్రం సరిపోదు. పంటలకు నీరు అందక ఎండిపోయి రైతులు మళ్లీ అధోగతిపాలవుతారు. 10 హెచ్‌పీ మోటర్లు సన్న, చిన్నకారు రైతులకు అవసరం లేదు. 10 హెచ్‌పీ మోటర్లు కొనే స్థాయిలో రైతులు లేరు. దీంతో రైతులపై అధిక భారం పడుతుంది. ఇప్పుడు పూర్తిగా కరెంటు అందడంతో పంటలు సాగు చేసుకుంటున్నాం. సాగునీరు కూడా సకాలంలో అందుతున్నది. రైతులకు నిరంతర విద్యుత్ ఉండాల్సిందే. సాగు చేసే పోడు భూములకు సైతం పట్టాలు వచ్చాయి. వీటితో రైతు బంధు ఇతర పథకాలు అందుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలి.

- పి.మహేపాల్‌రెడ్డి, ధర్మాపూర్, ధారూరు

పేద రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టలేరు

పేద రైతులు 10 హెచ్‌పీ మోటర్లు ఎక్కడి నుంచి తెచ్చుకోవాలి. ప్రతి రైతు 10 హెచ్‌పీ మోటర్లు పెడితే కరెంట్ లోడ్ సరిపోక మోటర్లు కాలిపోతాయి. వేలు ఖర్చు చేసి పంటలు సాగు చేసి అప్పులపాలు కావాల్సి వస్తుంది. 10 ఏండ్ల నుంచి ఏ చింతా లేకుండా వ్యవసాయం చేసుకుంటున్నాం. కాంగ్రెస్ నాయకుల మాటలతో రైతుల గుండె పగిలే పరిస్థితి వచ్చింది. సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తుండడంతో వ్యవసాయం చెయ్యనివాళ్లు కూడా వ్యవసాయం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలతో రైతులు ఆలోచనలో పడ్డారు. కాంగ్రెసోళ్లు అధికారంలోకొస్తే ఆ భూములపై కౌలు రైతుకు హక్కు కల్పిస్తామనడం సరికాదు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక పంట సాగు విస్తీర్ణం పెరిగింది. రైతులకు రైతు బంధు అందజేయడంతో అప్పులు చేయడం తగ్గాయి. రైతులు కాంగ్రెస్‌కు ఓటేయకుండా బీఆర్ఎస్‌కు ఓటేసేందుకు సిద్ధం కావాలి.

- గౌస్, బషీరాబాద్

కౌలు రైతులకు రైతు బంధు అభ్యంతరకరం



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కౌలు రైతులకు రైతు బంధు ఇస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించడం తీవ్ర అభ్యంతరకరం, అర్థరహితం. భూమిని కౌలుకు ఇచ్చిన వారంతా సామాన్యులే. ఇతర ప్రాంతాల్లో కూలి పనులు చేసుకునేవారు ఉంటారు. కౌలు రైతులకు రైతు బంధు ఇస్తే వారికి భూమిపై సగం హక్కులు కల్పించినట్లయితది. రైతుల మధ్య చిచ్చు పెట్టడానికి కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నది. ధరణిలో ఉన్న రైతులకు మాత్రమే రైతు బంధు ఇవ్వాలి. రెవెన్యూ రికార్డుల్లో కౌలు రైతు పేరు ఎక్కితే నిజమైన రైతుకు అన్యాయం జరుగుతుంది. దశాబ్దాలు రెచ్చిపోయి రికార్డులను తారుమారు చేస్తారు. ధరణి పోర్టల్ అలాగే కొనసాగిస్తూ ఇప్పుడున్న రైతు బంధు విధానంతో రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంది. రైతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఉంది. రైతులందరూ ఆలోచించి ఇలాంటి కుట్ర రాజకీయాలను తరిమివేయాలి. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి. వ్యవసాయ రంగాన్ని పటిష్టం చేయడానికి గట్టి పునాదులు వేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులకు సమస్యలు తప్పవు.

- బంటు నర్సప్ప, రిటైర్డ్ తెలుగు పండితులు, సాలార్‌నగర్, మహ్మద్‌నగర్

ధరణి తీసేస్తామనే మూర్ఖులకు ఓటుతో బుద్ధి చెప్పాలి

సీఎం కేసీఆర్ ధరణి ప్రవేశపెట్టి, పేద రైతుల కష్టాలు తీర్చాడు. వ్యవసాయపాలాన్ని పట్టా చేసుకోవాలంటే గతంలో అధికారుల చుట్టూ తిరిగేవారు. నేడు ఆలాంటి కష్టంలేకుండా ధరణిలో నేరుగా స్లాట్ బుక్ చేసుకొని, కార్యాలయానికి వెళితే గంటలోపు పట్టా అవుతుంది. ధరణి తీసేస్తామనే మూర్ఖులకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలి. కౌలు ఒప్పంద చట్టంతో భవిష్యత్తులో అనేక సమస్యలు వస్తాయి. పట్టాదారులు తమ భూములను భాగీగా ఉంచుకుంటారే తప్ప కౌలుకు మాత్రం ఎవరూ ఇవ్వరు. గ్రామాల్లో పంటల సాగు తగ్గిపోయి వ్యవసాయంపై ఆధారపడినవారు ఆదాయాన్ని కోల్పోయి ఆర్థిక పరిస్థితులు చిన్నాభిన్నపు అవుతాయి. కాంగ్రెస్ చెబుతున్న మాటలను నమ్మితే పట్టాదారులు ఆగమైతారు. రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం. అందు కోసం పని చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి రైతులు ఆశీర్వదిస్తారు.

- సీతారామ్‌నాయక్, జనుగుర్తితండా, తాండూరు

కాంగ్రెస్ పథకాలు రైతుల నడ్డి విరిచేందుకే..

రైతుల మేలు కోరే ప్రభుత్వం అంటే రైతులకు అవసరమైన కరెంట్ సదుపాయాలు కల్పించాలి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చే 3 గంటల కరెంట్‌తో పంటలు సాగు చేయడం కష్టతరం అవుతుంది. గతంలో ఇచ్చిన కొద్దిపాటి కరెంట్‌తోనే అన్నదాతలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. రాత్రి సమయాల్లో కరెంట్ వస్తే పంటలకు నీరు పారబెట్టుకునేందుకు వెళ్లి పాము, తేలు కాటు బారిన పడుతున్న సందర్భాలు చాలా ఉన్నాయి. కౌలు రైతు చట్టాలు తీసుకొస్తే పేద రైతులు అన్యాయం అవ్వడం ఖాయం. 10 హెచ్‌పీ మోటర్ల వాడకంపై నన్న, చిన్నకారు రైతులకు ఏ మాత్రం ఉపయోగం లేదు. 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లతోనే ప్రస్తుతం రైతులు చాలా వరకు పంటలు సాగు చేసుకుంటున్నారు. వీలైతే 24 గంటల కరెంట్ ఇవ్వాలే తప్పా, కరెంట్ కోతలు పెట్టడం మానుకోవాలి. 60 ఏండ్ల పాలనలో రైతులకు కరెంట్ ఇవ్వలేదని, అన్నదాతలు బీఆర్ఎస్ పార్టీని ఎన్నుకున్నారు. కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇవ్వడంతో పాటు రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు ప్రవేపెట్టి రైతులను ఆదుకుంటున్నరు. కర్ణాటకలో ఏం అమలు చేస్తున్నారో రైతులకు వివరించాలి. వ్యవసాయ ఉత్పత్తుల్లో భారతదేశంలోనే తెలంగాణ నంబర్ 1గా నిలిచింది. కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో కలుపాలి.

- రఫీయోద్దీన్, బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి, వికారాబాద్

3 గంటల కరెంట్ వద్దు

కరెంట్ ఉంటేనే రైతు కడుపు నిండా బువ్వ తింటాడు. మూడు గంటల కరెంట్‌తో ఎవుసం సాగదు. తాతల కాలం నుంచి మేము వ్యవసాయం చేస్తున్నాం. గతంలో ఎప్పుడు కూడా కౌలు రైతులతో ఒప్పంద పత్రం రాసుకోలేదు. నోటి మాటతోనే కౌలుకు ఇచ్చేవాళ్లం. కాంగ్రెసోళ్లు తెస్తామంటున్న కౌలు చట్టంతో పట్టాదారులకు, కౌలుదారులకు దూరం పెరుగుతుంది. రైతు బంధు పెట్టుబడి సాయాన్ని పట్టాదారుడికి లేదా కౌలు రైతుల్లో ఒకరికే ఇస్తామంటే గొడవలు ప్రారంభమవుతాయి. పట్టాదారులు తమ భూములను భాగీగా ఉంచుకుంటారే తప్ప కౌలుకు మాత్రం ఎవరూ ఇవ్వరు. 24 గంటల పాటు కరెంట్ సరఫరా అవుతేనే వరి పంట, ఇతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉంటుంది. 24 గంటల పాటు కరెంట్ ఇచ్చే ప్రభుత్వమే మరోసారి అధికారంలోకి రావాలి. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి. రైతు సంక్షేమం కోసం దేశం గర్వించేలా పథకాలు ఉన్నాయి. రైతు బంధు, 24 గంటల కరెంట్‌తో రైతు తెలంగాణ రాష్ట్రంలో సుభిక్షంగా ఉన్నాడు.

- నర్సింహులు, జనుగుర్తి, తాండూరు

ధరణిని తీసేస్తే మళ్లీ భూ సమస్యలే..

ధరణిని తీసేస్తే మళ్లీ భూసమస్యలు మొదలవుతాయి. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ధరణి పోర్టల్‌ను కాంగ్రెస్ నాయకులు తీసేస్తే భూమికి రక్షణ పోతుంది. మళ్లీ పట్వారీల ఆజమాయిషీ వస్తే భూములపై ఉన్న ధీమా పోతుంది. ధరణి లేకపోతే భూ సమస్యలు పెరిగిపోయి రోజూ గొడవలే.. తహసీల్దార్ కార్యాలయాల్లో ఒకరి భూమి ఒకరికి రాశారని రోజూ పంచాయితీలు జరుగుతూనే ఉంటాయి. ఈ బాధలను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి ధరణి తీసుకువచ్చి మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా 10 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పనులు పూర్తయేలా చర్యలు తీసుకున్నారు. భూములకు భద్రత వచ్చింది. ధరణి తీసేస్తే పాత రోజులు వస్తాయి. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలి.. ధరణి ఉండాలి.

- ఊరడి శ్రీనివాస్ మెమిన్‌కలాన్, ధారూరు